బీహెచ్ఈఎల్‌కు 7,500 కోట్ల ఆర్డర్

న్యూఢిల్లీ, మార్చి 21: విద్యుత్ పరికరాల తయారీలో అగ్రగామి సంస్థయైన భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బెల్) మరో భారీ ప్రాజెక్టును దక్కించుకున్నది. గుజరాత్‌లో ఉకై సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ నిర్మించతలపెట్టిన రూ.7,500 కోట్ల విలువైన 800 మెగావాట్ల పవర్ ప్లాంట్‌నకు సంబంధించి ఆర్డర్ లభించినట్లు కంపెనీ పేర్కొంది. గుజరాత్ స్టేట్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ నుంచి వచ్చిన ఈ ఆర్డర్ 54 నెలల్లో పూర్తి చేయాల్సివుంటుందని వెల్లడించింది.

తెలంగాణ ఏరోస్పేస్.. డిఫెన్స్ భళా

ఎగుమతుల్లో ఫార్మాను అధిగమించడం సంతోషం • ఏరోస్పేస్-2016 పాలసీతోనే ఈ విజయం • 'ఎక్స్'లో మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 21 (నమస్తేతెలంగాణ): తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలు.. వాణిజ్య ఎగుమతుల్లో ఫార్మా ఇండస్ట్రీని అధిగమించడం సంతోషంగా ఉన్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. 2014 నుంచి 2023 వరకు రాష్ట్రం ఆయా రంగాల్లో పురోగతి సాధించడం ఆనందదాయకమని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో తెచ్చిన ఏరోస్పేస్ ఎకోసిస్టమ్ అండ్ డిఫెన్స్-2016 పాలసీ ఫలితమే ఈ విజయమని శుక్రవారం ఎక్స్ వేదికగా అభివర్ణించారు. ఈ పాలసీ ద్వారా పెట్టుబడుల ఆకర్షణ, పరిశోధనల అభివృద్ధి, స్వదేశీ తయారీ పరిశ్రమలను ప్రోత్సహించడం జరిగిందని వివరించారు. 2016 నుంచి 2024 మధ్య విమానయాన, పర్యావరణ రంగాల్లో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందని.. 2018, 2020, 2022, 2024 సంవత్సరాల్లో నాలుగుసార్లు అవార్డులను కూడా గెలుచుకున్నదని గుర్తుచేశారు. టాప్-10 ఏరోస్పేస్ సిటీల్లో హైదరాబాద్ 2021లో నంబర్ వన్ స్థానంలో ఉందన్న ఆయన.. తమ ప్రభుత్వ ప్రోత్సాహంతోనే స్కైరూట్ ఏరోస్పేస్, ధ్రువ స్పేస్, ఆజాద్ ఇంజినీరింగ్, స్కంద ఏరోస్పేస్ లాంటి సంస్థలు, డిఫెన్స్ స్టార్టప్‌లకు హైదరాబాద్ నిలయంగా మారిందన్నారు. ఇక 30 వేల మంది ఆయా రంగాల్లో శిక్షణ పొందారని, 15 వేల మందికి పైగా ఉద్యోగాలు సాధించారని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం నాలుగు ఏరోస్పేస్, రెండు హార్డ్‌వేర్, 50 ఇంజినీరింగ్ పార్కులు ఉన్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఆచరించిన ప్రగతిశీల విధానాలతో తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలు ఉన్నత శిఖరాలను అధిరోహించాయని కొనియాడారు.

మరింత దిగిన పుత్తడి

తులంపై రూ.400 తగ్గుదల

న్యూఢిల్లీ, మార్చి 21: రికార్డు స్థాయిలో దూసుకుపోయిన బంగారం ధరలు ఎట్టకేలకు దిగొస్తున్నాయి. వరుసగా రెండోరోజూ శుక్రవారం పదిగ్రాముల పుత్తడి ధర రూ.400 దిగి రూ.91,250కి చేరుకున్నది. అతి విలువైన లోహాల ధరలు గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో డిమాండ్ పూర్తిగా పడిపోయింది. దీంతో కొనుగోళ్లు అంతంత మాత్రంగానే నమోదుకావడంతోపాటు ప్రాఫిట్ బుకింగ్ కూడా జరగడం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర కూడా అంతే స్థాయిలో తగ్గి రూ.90,800కి చేరుకున్నది. ఈ ధరలు ఢిల్లీకి సంబంధించినవి. వరుసగా రెండు రోజులుగా తగ్గుతూ వచ్చిన కిలో వెండి కూడా రూ.1,700 తగ్గి రూ.1,00,300కి పరిమితమైంది. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ మార్కెట్లో ఏప్రిల్ నెల డెలివరీకిగాను గోల్డ్ ధర రూ.493 తగ్గి రూ.88,213గా నమోదైంది.

సిరిసిల్ల సెస్‌కు జర్మనీ బృందం

- **సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు పరిశీలన**

రాజన్న సిరిసిల్ల, మార్చి 21 (నమస్తే తెలంగాణ): ఇండో, జర్మనీ సహకారంతో సిరిసిల్ల సహకార విద్యుత్తు సంస్థలో సోలార్ విద్యుత్తు ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జర్మనీ ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ, ప్రౌన్‌హోఫర్ హెయిన్‌రిచ్ హార్ట్జ్ ఇన్‌స్టిట్యూట్ జర్మనీ బృందం శుక్రవారం సిరిసిల్ల సెస్‌ను సందర్శించింది. పాలకవర్గ చైర్మన్ చిక్కాల రామారావు, అధికారులతో కలిసి సెస్ పరిధిలో విద్యుత్తు సబ్‌స్టేషన్లు, పెద్దూరులోని 220 కేవీని పరిశీలించారు. అనంతరం సిరిసిల్ల సహకార విద్యుత్తు సంస్థ కార్యాలయానికి చేరుకుని పాలకవర్గంతో భేటీ అయ్యారు. జర్మనీ ప్రతినిధుల బృందం సెస్ పనితీరును ప్రశంసించింది. సెస్ పరిధిలోని వినియోగదారుల సంఖ్య, వ్యవసాయ మోటర్లు, పరిశ్రమలు, గృహావసరాలకు సంబంధించి విద్యుత్తు కనెక్షన్లు, వ్యవసాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ధనం 60 శాతం, జర్మన్ డెవలప్‌మెంట్ బ్యాంకు సహకారంతో సోలార్ విద్యుదుత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

మహీంద్రా కూడా పెంచేసింది..

న్యూఢిల్లీ, మార్చి 21: దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన మహీంద్రా అండ్ మహీంద్రా కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించింది. వచ్చే నెల నుంచి అన్ని రకాల వాహన ధరలను 3 శాతం వరకు సవరిస్తున్నట్లు తెలిపింది. ఉత్పత్తి వ్యయం పెరగంతోపాటు కమోడిటీ ధరలు అధికం కావడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఎస్‌యూవీ, కమర్షియల్ వాహనాలు మరింత ప్రియంకాబోతున్నాయి. ఇప్పటికే మారుతి, హ్యుందాయ్, టాటా, కియా, బీఎండబ్ల్యూ, హోండా సంస్థలు వాహన ధరలు పెంచిన విషయం తెలిసిందే.

టై-వుమెన్ పోటీలో మహిళలు పాల్గొనాలి

హైదరాబాద్, మార్చి 21 (నమస్తే తెలంగాణ): టై- హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆరో ఎడిషన్ కాంపిటీషన్‌లో మహిళా అంత్రప్రెన్యూర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన వారు ఈ ఏడాది చివర్లో రాజస్థాన్‌లో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు https://tie women.org/ ను సందర్శించాలని సూచించారు.

గోద్రేజ్ ఆగ్రోవెట్ ఫోకస్

హైదరాబాద్, మార్చి 21:జెర్సీ బ్రాండ్‌తో పాల ఉత్పత్తులను విక్రయిస్తున్న గోద్రేజ్ ఆగ్రోవెట్ రాష్ట్ర మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. తెలంగాణలో పాల ఉత్పత్తులను విక్రయించడం ద్వారా వచ్చే రెండేండ్లలో రూ.1,000 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ సీఈవో భూపేంద్ర సూరి తెలిపారు. ప్రస్తుతం సంస్థ టర్నోవర్ రూ.650 కోట్లుగావున్నది. వ్యాపార వ్యూహాత్మక విస్తరణలో భాగంగా మార్కెట్లోకి సరికొత్త ఉత్పత్తులను ఆయన విడుదల చేశారు. అలాగే వచ్చే ఏడాదిలో తెలంగాణతోపాటు ఏపీలో అవుట్‌లెట్లను 20 వేలకు పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు.

77 వేల పాయింట్ల పైకి సెన్సెక్స్

- **భారీగా లాభపడ్డ సూచీలు**

ముంబై, మార్చి 21: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదోరోజూ లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ సూచీలు కదంతొక్కడంతోపాటు విదేశీ మదుపరులు నిధులు కుమ్మరించడం సూచీలు ఒక్క శాతానికి పైగా ఎగబాకాయి. ఈ ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను రెండు సార్లు తగ్గించే అవకాశాలుండటంతో మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ఇంట్రాడేలో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మళ్లీ 77 వేల పాయింట్ల మైలురాయిని అధిగమించింది. చివరకు వారాంతం మార్కెట్ ముగిసే సమయానికి సూచీ 557.45 పాయింట్ల లాభంతో 76,905.51 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 159.75 పాయింట్లు అందుకొని 23,350.40 వద్ద ముగిసింది. మొత్తంమీద ఈ వారం లాభాలవారంగా నిలిచింది. గత ఐదు సెషన్లలో సెన్సెక్స్ 3,076.60 పాయింట్లు, నిఫ్టీ 953.20 పాయింట్లు లాభపడ్డాయి.

ఐదు రోజుల్లో 22 లక్షల కోట్లు

స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడుతుండటంతో మదుపరుల లక్షల కోట్ల సంపదను పోగేశారు. గడిచిన ఐదు రోజుల్లో రూ.22 లక్షల కోట్లకు పైగా వీరి సంపద పెరిగింది. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల విలువ రూ.22,12,191.12 కోట్లు పెరిగి రూ.4,13,30,624.05 కోట్లకు(4.79 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. గతంలో భారీ స్థాయిలో నిధులను వెనక్కితీసుకున్న ఎఫ్ఐఐలు ప్రస్తుతం భారీగా కుమ్మరిస్తుండటం సూచీలు పుంజుకోవడానికి ప్రధాన కారణమని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

తక్కువ వడ్డీకి రుణాలివ్వండి: సీఎం

హైదరాబాద్, మార్చి 21 (నమస్తే తెలంగాణ): రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఆర్ఐడీఎఫ్)కింద తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్)ను కోరారు. నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం పలు విజ్ఞప్తులు చేశారు. మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని కోరారు. మహిళా గ్రూపుల ఆధ్వర్యంలో గోదాములు, రైస్ మిల్లుల ఏర్పాటుకు, రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని సీఎంకు నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు.

బెట్టింగ్ యాప్‌లకు యువకుడు బలి

- **ఆత్మహత్య చేసుకున్న సాయితేజ**
- **పెద్దపల్లి జిల్లా విలోచవరంలో విషాదం**

సాయితేజ (ఫైల్)

మంథని, మార్చి 21: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లతో యువత చిత్తవుతున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే అత్యాశతో లక్షలాది రూపాయలు పెట్టి, అప్పుల పాలై నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. తాజాగా పెద్దపల్లి జిల్లాలో ఓ యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బలికావడం కలకలం రేపుతున్నది. మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన కోరబోయిన సాయితేజ(26) ప్రేమ వివాహం చేసుకొని ఐదేళ్లుగా గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీలో నివాసముంటున్నాడు. ప్రైవేట్ దవాఖానల్లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తూ భార్య దీపిక, ఇద్దరు పిల్లలతో సంతోషంగా ఉన్నాడు. సోషల్ మీడియాలో వచ్చే రీల్స్‌ను చూసి, తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించవచ్చని ఆశపడి ఆన్‌లైన్ బెట్టింగ్ మొదలు పెట్టాడు. స్నేహితులు, పరిచయస్తుల వద్ద అప్పులు చేస్తూ వన్ ఎక్స్ బీట్, లోటస్ 36, డఫా బీట్, కలర్ ప్రిడక్షన్, 11క్లబ్‌తో పాటు మరికొన్ని ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల్లో భారీగా డబ్బులు పెట్టి పోగొట్టుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా అప్పుల పాలయ్యానని, అప్పులు తీర్చాలని ఇంట్లో చెప్పడంతో రూ.5లక్షలు కుటుంబ సభ్యులు తీర్చారు. సాయితేజ్ మళ్లీ ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతూ అప్పులు చేశాడు. ఆన్‌లైన్ గేమ్‌లో డబ్బులు రాక అప్పులు పెరిగి పోవడంతో మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 18వన సింగిరెడ్డిపల్లె శివారులో గడ్డి మందు తాగి తన స్నేహితుడికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. దీంతో స్నేహితులు అక్కడికి వెళ్లి చూడగా, అప్పటికే సాయితేజ అపస్మారక స్థితిలోకి ఉన్నాడు. వెంటనే స్నేహితులు గోదావరిఖనిలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి కరీంనగర్ తరలించారు. కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న గురువారం రాత్రి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు గోదావరిఖని టూటౌన్ ఎస్సై రామలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెట్టింగ్ యాప్స్‌పై దిద్దుబాటు చర్యలు

- **108 వెబ్‌సైట్లు బ్లాక్.. 133 ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు**

హైదరాబాద్, మార్చి 21 (నమస్తే తెలంగాణ) : బెట్టింగ్ యాప్స్ విశృంఖలత్వంపై తెలంగాణ పోలీస్ శాఖ ఎట్టకేలకు అప్రమత్తమైంది. 15 మంది ఆత్మహత్య చేసుకున్నట్టు సమాచారం నేపథ్యంలోనే చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. జియో-ఫెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తూ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్లను యాక్సెస్ లేకుండా చర్యలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఇప్పటికే 108 వెబ్‌సైట్లను బ్లాక్ చేసి, మరో 133 ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు జారీ చేసింది.

కాసుల కోసం కక్కుర్తి పడకండి

- **అనైతిక ప్రకటనల్లో నటించొద్దు**
- **సినీ పరిశ్రమకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ హితవు**

హైదరాబాద్, మార్చి 21 (నమస్తే తెలంగాణ): సంపాదన కోసం యువతను నాశనం చేసే బెట్టింగ్ యాప్‌లను, సమాజాన్ని చెడగొట్టే వ్యాపార ప్రకటనలను ఇవ్వకండని సినీ పరిశ్రమకు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ హితవు పలికారు. ఢిల్లీలోని ఆంధ్రాభవన్ వద్ద మీడియా సమావేశంలో మాట్లాడారు.

యాంకర్ శ్యామలకు స్వల్ప ఊరట

హైదరాబాద్, మార్చి 21 (నమస్తే తెలంగాణ): బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేశారంటూ పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన కేసులో యాంకర్, వైసీపీ అధికార ప్రతినిధి శ్యామలకు స్వల్ప ఊరట లభించింది. సీఆర్‌పీసీలోని 41ఏ సెక్షన్ కింద ఆమెకు నోటీసులు ఇచ్చాకే విచారణ చేపట్టాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కఠిన చర్యలు చేపట్టవద్దని పోలీసులకు స్పష్టం చేసింది. ఈ నెల 24న దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలని ఆమెను ఆదేశించింది.

'ఫ్యూచర్‌సిటీ' గ్రామాల్లో అర్ధరాత్రి డ్రోన్‌సర్వే

రంగారెడ్డి, మార్చి 21 (నమస్తేతెలంగాణ) : రంగారెడ్డిజిల్లాలో ఫ్యూచర్‌సిటీ ఏర్పాటు నేపథ్యంలో గ్రామాల్లో డ్రోన్ కెమెరాలు కలకలం సృష్టిస్తున్నాయి. మూడురోజులుగా మంచాల, యాచారం మండలాల్లోని పలు గ్రామాల్లో రాత్రిపూట డ్రోన్ కెమెరాలు స్పైర విహారం చేస్తున్నాయి. డ్రోన్ కెమెరాలు తిరిగిన గ్రామాల్లో ఏదో రకంగా ప్రభుత్వం భూములను సేకరిస్తుండటంతో కెమెరాలు ఎక్కడ తిరిగినా ఆ గ్రామాల్లో భూములు పోతాయని ఆందోళన వ్యక్తమవుతోంది.15రోజుల క్రితం యాచారం మండలం మొండిగౌరెల్లిలో ప్రభుత్వ భూములు డ్రోన్ కెమెరాల సాయంతో అధికారులు గుర్తించారు. 821 ఎకరాల ప్రభుత్వ పట్టా భూములను పరిశ్రమల కోసం తీసుకుంటున్నట్టు ప్రకటించిన ప్రభుత్వం భూముల సేకరణకు నోటిఫికేషన్ జారీచేసింది. బుధ, గురువారాల్లో యాచారం మండలం మొండిగౌరెల్లి, నల్లవెల్లి, చింతపట్ల, మంచాల మండలంలోని దాత్‌పల్లి, చీదేడు గ్రామాల్లో రాత్రి సమయంలో డ్రోన్ కెమెరాలు ఎగురుతున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఫ్యూచర్‌సిటీ ఏర్పాటులో భాగంగా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ఏర్పాటుకుముందు కూడా అధికారులు ఆయా గ్రామాల్లో డ్రోన్ కెమెరాలను వినియోగించారు. కొంగరకలాన్, రావిర్యాల, గుమ్మడవెల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో గ్రీన్‌ఫీల్డ్‌రోడ్డు ఏర్పాటుకు ముందు డ్రోన్ కెమెరాల ద్వారానే భూములను గుర్తించారు. ఆ మ్యాప్ ఆధారంగానే భూములు సేకరించిన అధికారులు నోటిఫికేషన్ జారీచేసి హద్దురాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఫ్యూచర్‌సిటీ అవసరాల కోసం భూములను గుర్తిస్తున్న అధికారులు డ్రోన్ కెమెరాల వినియోగాన్ని మాత్రం దాచిపెడుతున్నారు. అధికారులే డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శాటిలైట్ ద్వారా భూములు సేకరిస్తున్నట్టు సర్వే అధికారులు చెబుతుండగా....అధికారులు మాత్రం ధ్రువీకరించడంలేదు.

మెదక్ సెంట్రల్ జీఎస్టీ కార్యాలయంలో సీబీఐ సోదాలు

మెదక్, మార్చి 21(నమస్తే తెలంగాణ) : మెదక్ పట్టణంలోని సెంట్రల్ జీఎస్టీ కార్యాలయంలో సీబీఐ, ఏసీబీ అధికారుల నిర్వహించిన సోదాలు శుక్రవారం కలకలం సృష్టించాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం ఆరున్నర వరకు సీబీఐ ఏసీబీ విభాగం ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్ నేతృత్వంలో విచారణ జరిపి సెంట్రల్ జీఎస్టీ సూపరింటెండెంట్ రవిరంజన్ అగర్వాల్‌ను అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని ఏసీబీ కోర్టులో జడ్జి ఎదుట హాజరు పరిచారు. కృష్ణ అనే వ్యక్తి అతనిపై ఇచ్చిన ఫిర్యాదుపై అతనిపై నిఘా పెట్టి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్టు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్‌పై పరిశోధనలు అవసరం

హైదరాబాద్, మార్చి 21 (నమస్తేతెలంగాణ): కూరగాయలు, పండ్లు ఎక్కువ కాలం తాజాగా నిల్వ ఉండేందుకు అవసరమైన బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్‌పై పరిశోధనలు అవసరం ఉన్నాయని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం (ఎస్‌కేఎల్‌టీఏహెచ్‌యూ) వైస్ చాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి పేర్కొన్నారు. మామిడి, జామ, పొప్పడి, బత్తాయి, దానిమ్మ పంటల్లో చీడ పీడలను నిరోధించేందుకు పండ్ల కవర్లు వాడుతున్నారని.. ఎక్కువ మొత్తంలో కాగితపు కవర్లను వాడడం వల్ల నష్టాలు కూడా ఎదురవుతున్నాయని వాపోయారు. ఈ నేపథ్యంలో బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వాడకంతో లాభాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.

సికాస వ్యవస్థాపక మాజీ సభ్యుడు హుస్సేన్ విడుదల

- **గత జూలైలో అక్రమంగా ఇంటి నుంచి పట్టుకెళ్లారని ఆరోపణలు**
- **బెయిల్‌పై విడుదలై స్వగ్రామానికి రాక**

జమ్మికుంట, మార్చి21: సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస)వ్యవస్థాపక మాజీ సభ్యుడు, మావోయిస్టు, రచయిత మహ్మద్ హుస్సేన్ అలియాస్ రమాకాంత్ శుక్రవారం హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. 70 ఏండ్లకు పైబడిన ఆయనను గతేడాది జూలై 8న మంచిర్యాల జిల్లా పోలీసులు ఉపాచట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి హుస్సేన్ ఖమ్మం, హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలులో ఉన్నాడు. అనారోగ్య కారణాల దృష్ట్యా ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసినట్టు తెలిసింది. 2009లో జార్ఖండ్ రాష్ట్రంలో అరెస్ట్ కాగా, 2013 వరకు జైలు జీవితం గడిపాడు. అనంతరం బెయిల్‌పై విడుదలయ్యాడు. పదకొండేండ్ల నుంచి జమ్మికుంటలో సాధారణంగా జీవిస్తున్నాడు. గత జూలై 8న హుస్సేన్‌ను ఆయన ఇంటి నుంచి మంచిర్యాల జిల్లా పోలీసులు తీసుకెళ్లారని కుటుంబసభ్యులు, మానవ హక్కుల వేదిక నాయకులు ఆరోపించారు. హుస్సేన్ అరెస్టును మాజీ మంత్రి హరీశ్‌రావు సైతం ఖండించారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ ఆర్కే గని 1వద్ద హుస్సేన్‌ను అదుపులోకి తీసుకుని మంచిర్యాల, వరంగల్ జిల్లాలో ఉపా కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. 8నెలల నుంచి ఖమ్మం, చంచల్‌గూడ జైలులో హుస్సేన్ ఉన్నాడు.

BLOCKBUSTER 2వ వారం



దేవి
70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.15,2.15,6.15,9.15
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
SVC పంచమి - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.30,1.35,4.40,7.45,10.50
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.35,4.40,7.45,10.50
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.10,1.15,4.20,7.25,10.30
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,10.40,1.45,4.50, 7.05,7.55,10.10,11.00
PVR గచ్చిబౌలి - పంజాగుట్ట 10.20,1.25,4.30,7.35,10.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.10,1.15,4.20,7.25,10.30
PVR ప్రెస్టేజ్ ఫైమ్ - గచ్చిబౌలి 10.00,1.05,4.10,7.15,10.20
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.40,1.45,4.50,7.55,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.10,1.15,4.20,7.25,10.30
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,1.05,4.10,7.15,10.20
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
Cinepolis సుధ - శాలిబండ 11.00,2.05,5.10,8.15,11.20
INOX బంజారా ఐనాక్ - బంజారాహిల్స్ 10.00,1.05,4.10,7.15,7.45,10.20
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.00,1.05,2.10,4.10, 7.15,7.45,10.20,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.10,1.15,4.20,7.30,10.40
INOX పత్నవెక్లిప్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.15,7.45,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.40,1.00,1.45,4.50,7.50,10.50
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.45,4.50,7.55,11.00
మిరజ్ సినిమాస్ - ఐడిఏఎల్ 10.40,1.45,4.50,7.55,11.00
మిరజ్ సినిమాస్ - చందానగర్ 10.40,1.45,4.50,7.55,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50
లక్ష్మీనరసింహా - మియాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
AMB ఎఎంబి - మౌలాలి 10.00,1.00,4.00,7.00,11.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30,1.35,4.40,7.25,10.20
GP జిపిఆర్ - కూకట్‌పల్లి 10.40,1.35,4.30,7.25,10.20
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.45,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.10,2.05,5.00,7.55,10.50
ఏషియన్‌రాధిక - కాప్రా 10.45,1.45,4.40,7.35,10.30
పీవీఆర్ సినిమాస్ - కొంపల్లి 10.40,1.35,4.30,7.25,10.20
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.00,4.20,7.15,10.30
AMB ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.35,1.05,4.30,7.20,10.30
MAYFLOWER ఐజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.10,2.00,4.30,7.30,10.30
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.00,1.50,4.50,7.50,10.50
ASIAN శంభంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 9.40M
Cinepolis ఫ్లా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.30,9.30
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.30
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
పీవీఆర్ సినిమాస్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.25,10.20
జెపి ఎ/సి - చందానగర్ 10.30,1.35,4.40,7.45,10.50

SUPER HIT.. నేడే చూడండి

సంధ్య
35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 2.15,9.15
తాళ్ళూరి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జేడిమెట్ల 2.15,9.00
రాజ్యలక్ష్మీ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ -